క్లుప్తంగా

వార్డుల అభివృద్ధికి కృషి



మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులోని ఎన్జీఓఎస్ కాలనీలో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.5లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న సీసీ డ్రెయినేజీ పనులకు ఆదివారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి, నాయకులు రఘు, శంకర్, సంపత్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్వర్గరథం బహూకరణ



నెల్లికుదురు: కాకతీయ ఫ్రెండ్స్ అసోషియేషన్ సేవలు మరువలేనివని సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నాకుల వాణి శ్రీనివాస్ కొనియాడారు. మండల కేంద్రానికి చెందిన కాకతీయ ఫ్రెండ్స్ అసోషియేషన్ వారు లక్షల విలువ చేసే స్వర్గ రథాన్ని ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి బహూకరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు మద్ది లింగమూర్తి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

డోర్నకల్: సొంత స్థలాలు ఉండి ఇళ్ల నిర్మించుకునే వారికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక ఇందిరానగర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశం ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం నాయకులు ఆంగోత్ వెంకన్న, శెట్టి వెంకన్న, యు.శ్రీనివాస్, దాసరి మల్లేశం, మారకొండయ్య, వెంకట్రాములు, సైదులు, ఆంగోత్ కిషన్ పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ జెండా పండుగ



డోర్నకల్: ఈనెల 25న జరిగే బీఆర్ఎస్ జెండా పండుగను విజయవంతం చేయాలని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో వీరన్న మాట్లాడుతూ.. 15 వార్డుల్లో పార్టీ అధ్యక్షుడు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, కౌన్సిలర్లు బసిక అశోక్, బోరగళ్ల శరత్, జనార్దన్, ఫర్వీన్‌సుల్తానా, కోఆప్షన్ సభ్యులు అజిత్‌మియా, రాంభద్రం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి



గార్ల: ఖమ్మంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికవర్తక సంఘం భవనంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, ఎంపీటీసీ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, పృథ్వీనాయక్, గంగ, కమల పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు



కొత్తగూడ: మండలంలోని రేణ్యతండాలో కొత్తగూడ ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిని, ఇంటి చుట్టు పరిసరాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతోపాటు సంబంధిత పేపర్లను పరిశీలించారు. తగిన పేపర్లు లేని 14ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. 100లీటర్ల బెల్లం పానకం, 35లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశారు. గ్రామానికి సంబంధం లేని కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని సూచించారు.

ఎల్‌ఆర్‌ఎస్‌లో కదలిక

- ఇటీవల ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- మానుకోట మున్సిపాలిటీలో 12,187దరఖాస్తులు
- మూడు లాగిన్‌లతో ప్రక్రియ
- దరఖాస్తుదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



మానుకోట మున్సిపాలిటీ కార్యాలయం

మహబూబాబాద్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మళ్లీ మోక్షం కలిగింది. ప్రభుత్వ ఆదేశాలతో ప్రక్రియ ప్రారంభించారు. లే అవుట్ లేని స్థలాలు కొనుగోలు చేసిన, క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఎల్ఆర్ఎస్ ప్రయను ప్రవేశపెట్టింది. అయితే పలు కారణాల వల్ల ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. కాగా ప్రస్తుతం కదలిక రావడంతో ప్రజలు స్థలాలను క్రమబద్ధీకరించుకొని ఇంటి అనుమతులు పొందనున్నారు.

లే అవుట్ లేని వాటికోసం..

లే అవుట్ లేని స్థలాలు కొనుగోలు చేసిన వారికోసం 2020 ఆగస్టులో ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ప్రారంభించింది. అప్పుడు మానుకోట మున్సిపాలిటీలో 12,187మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. డోర్నకల్ మున్సిపాలిటీలో 855 దరఖాస్తులు రాగా మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీల్లోనూ దరఖాస్తు చేసుకున్నారు. కాగా రూ.వెయ్యి ఫీజుతో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడవంతో అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఎట్టకేలకు ఇటీవల ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించింది. కాగా దరఖాస్తుదారులకు టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి సమాచారం ఇస్తున్నారు. అవగాహన కల్పిస్తున్నారు.

లాగిన్‌ల ప్రక్రియ ఇలా..

ముందుగా మొదటి లాగిన్‌లో డాక్యుమెంట్ల పరిశీలన, స్థల పరిశీలన చేస్తారు. రెండో లాగిన్‌లో టెక్నికల్ స్క్రూటినీ, ప్రభుత్వ భూమి, ఎఫ్‌టీఎల్, చెరువు శిఖం భూమికి సంబంధించిన దరఖాస్తులు ఉంటే వాటిని తొలగిస్తారు. మూడో లాగిన్‌లో కమిషనర్ అన్ని పత్రాల పరిశీలన చేసి సక్రమంగా ఉంటే ప్రొసీడింగ్ ప్రక్రియ చేపడుతారు. కాగా దరఖాస్తు డాక్యుమెంట్‌ల ప్రకారం 14శాతం ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా దరఖాస్తు ప్రొసీడింగ్‌ల ద్వారా టీఎస్ బీపాస్ విధానం ప్రకారం అనుమతులు ఇస్తారు. 30 ఫీట్ల రోడ్డు తప్పనిసరి. దీంతో పాటు టీఎస్ బీపాస్ అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మంచి అవకాశం ఇచ్చింది. దీంతో స్థలాలు క్రమబద్ధీకరించుకొని ఇంటి అనుమతులు తీసుకోవచ్చు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్ భూముల దరఖాస్తులు ఉంటే తిరస్కరిస్తాం. ముందుగా పత్రాల పరిశీలనతోనే తెలిసిపోతుంది. దానిపై అవగాహన కల్పిస్తాం. దళారుల మాటలు నమ్మవద్దు. నేరుగా కార్యాలయంలో సంప్రదించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.

– నవీన్, టీపీఓ, మానుకోట మున్సిపాలిటీ

గుండెపోటు నివారణపై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ సభ్యులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఆకస్మిక గుండెపోటు నివారణపై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఆర్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అంబరీష, మాస్టర్ ట్రెయినీ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ.. ఒక వ్యక్తి ఆకస్మికంగా నడుస్తూ క్రిందపడిపోయిన క్రమంలో వెంటనే అతని పల్స్ గమనించి, 108కి ఫోన్ చేయాలన్నారు. గట్టిగా గుండె మీద రెండు సెంటీమీటర్ల వరకు సుమారు 30సార్లు నొక్కడం వల్ల గుండె భాగానికి రక్తప్రసరణ జరిగి వ్యక్తిని బతికించవచ్చన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, మైసా శ్రీనివాస్, మైన నాగయ్య, నామిరెడ్డి వెంకటరెడ్డి , కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సభ్యులు సోమవిష్ణు వర్ధన్, గూడూరు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు



మాట్లాడుతున్న దస్రూనాయక్

కేసముద్రం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ప్రజల్లో వచ్చే ఇమేజ్‌ను చూసి ఓర్వలేకనే, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పీసీసీ సభ్యుడు దస్రూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు రూ.25కోట్లు చేతులు మారాయంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి, ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నెల్లికుదురు మండల అధ్యక్షుడు భైరు అశోక్, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, సారయ్య, బాబురావు, సతీష్, ఎల్లాగౌడ్, శ్యామ్, సర్పంచ్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కేసముద్రం: మండల కేంద్రంలోని అభ్యుదయ రైతు సంఘం ఫంక్షన్ హాల్‌లో కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్ఎస్‌కి చెందిన 1993–94 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇటీవల కేసముద్రం మార్కెట్ చైర్‌పర్సన్‌గా నియామకమైన నీలం సుహాసిని, దుర్గేష్ దంపతులను, మార్కెట్ డైరెక్టర్ పెదగాని నాగమణి, రాము దంపతులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో నల్లతీగల రవి, సింగంశెట్టి ఏకాంతం, షేక్ అబ్జల్, ధర్మాచారి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఖాసీం

నెహ్రూసెంటర్: ఎంఎస్పీ, అనుబంధ ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం, ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల తిరుపతిలో జరిగిన జాతీయ కమిటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్‌రెడ్డి, ఉప్పలయ్య, రమేష్, రేణుక, ప్రవీణ్, వెంకన్న, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి



మామిడి తోటను పరిశీలిస్తున్న నాయకులు

కురవి: గాలివాన బీభత్సంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బలపాల గ్రామంలో గాలివాన బీభత్సానికి నేలరాలిన మామిడి తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 5వందల ఎకరాలోల మామిడి తోటల్లోని కాయలు నేల రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎకరానికి రూ.20వేలు పరిహారం ఇవ్వాలని డిఆమండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోహార్‌రావు, రావూరి ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్ రావు, మాధవరావు, జర్పుల నగేష్, రొయ్యల వీరభద్రం, శ్రీనివాసరావు, కేశవరావులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మరిపెడ రూరల్: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: మండలంలోని బావోజీగూడెం గ్రామానికి చెందిన ఊడుగుల శ్రీనివాస్ శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు మృతి చెందగా ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించాడు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ శారద, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ..

నెల్లికుదురు: మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఇటీవలే మృతి చెందిన బైస అయిలయ్య కుటుంబాన్ని ఎరమార్శించాడు. ఎల్లయ్య, ఉప్పలయ్య, నాగరాజు, వేణు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో అండగా సీఎంఆర్ఎఫ్

పెద్దవంగర: ఆపత్కాలంలో పేదప్రజలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు మండలంలోని పడమటి తండాకు చెందిన ధరావత్ మమతకు మంజూరైన రూ.20వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈనెల 25న పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, సర్పంచ్‌లు భాస్కర్, పటేల్ నాయక్, బీమా, రాజేందర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల అధికార ప్రతినిధి బానోతు సోమన్న, గ్రామపార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని బాబునాయక్ తండాలో బొడ్రాయి వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు ఆదివారం వైభవంగా జరిగాయి. తండావాసులు గ్రామ దేవత అయిన బొడ్రాయి వద్ద అభిషేకాలు చేసి మొక్కులు సమర్పించారు.

రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



నెల్లికుదురు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతులను మోసం చేయాలని చూస్తే ఎవ్వరినైనా వదిలిపెట్టేది లేదని వారిపై పీడీ యాక్ట్ కేసు చేస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం, నెల్లికుదురు, మునిగలవీడు గ్రామాలల్లో నెల్లికుదురు, శ్రీరామగిరి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సొసైటీ చైర్మన్లు కాసం లక్ష్మీ చంద్రశేఖరరెడ్డి, గుండా వెంకన్న స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎప్పటికప్పు ధాన్యాన్ని అవకతవకలకు పాల్పడకుండా కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వర రావు, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, తొర్రూర్ ఏఎంసీ వైస్ చర్మన్ విజయ్ యాదవ్, సర్పంచ్‌లు కాసమల్ల పద్మ, బీరవెల్లి యాదగిరిరెడ్డి, నల్లాని నవీన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు పెరుమాండ్ల సుమలత, వెన్నాకుల వాణి శ్రీనివాస్, డీసీఓ, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారంలో సర్పంచ్ చీకటి ప్రవీణ్ తండ్రి చీకటి జనార్ధన్, కదిర రవీందర్ కోడలు కదిర సృజన అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జగన్, బిక్షపతి పాల్గొన్నారు.

25న బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీ

మహబూబాబాద్: ప్రజల భాగస్వామ్యంతోనే అత్యంత నిరాడంబరంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబరాలు నిర్వహించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో మహబూబాబాద్ నియోజకవర్గస్థాయి ప్లీనరీ ఉంటుందన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి ముందుగానే ఈనెల 25న నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆరోజు పండుగ వాతావరణం ఉండేలా గులాబీమయం చేయాలన్నారు. గ్రామ గ్రామాన జెండాలను ఎగురవేసి పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్ , తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



గూడూరు: దీక్షకు మద్దతు తెలుపుతున్న నాయకులు

నెల్లికుదురు: వీఓఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం వీఓఏల నిరవధిక సమ్మె శిబిరాన్ని సీఐటీయూ నాయకులతో కలిపి సందర్శించి సంఘీభావం తెలిపారు.

గార్ల: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గార్లలో గ్రామ దీపికలు చేపట్టిన సమ్మె ఆదివారం 7వ రోజుకు చేరుకుంది. ఈ నిరాహార దీక్షను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. దీక్షలో వీఓఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శోభారాణి, బోళ్ల ఉమ, వినోద, అనిత, అరుణ పాల్గొన్నారు.

గూడూరు: సీఎం కేసీఆర్ వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చేంత వరకు పోరాడుదామని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిశాల సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో మండల వీఓఏలు శ్రీలత, భారతి, యాకయ్య పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: ఐకేపీ వీఓఏల న్యాయమైన సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. దీక్షా శిబిరాన్ని ఆదివారం సందర్శించారు. సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మికులు, ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, రుజన్య, యాకమ్మ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 24, 25 తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వెంకట్రాంపురంలో నిర్వహించిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుకూలీల సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎంఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వెంకటనర్సు, సత్యం, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రవీంద్రగుప్త, నాగేశ్వర్‌రావు, రాజగోపాలం, చంద్రప్రకాశ్, ప్రమోద్, ప్రభాకర్, సోమయ్య, సైదయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: భద్రకాళి ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోటగిరి సంతోష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా రావుల రాజు, కార్యదర్శిగా ముత్యం ఉపేందర్, కోశాధికారిగా బచ్చలి రమేష్, గౌరవ అధ్యక్షుడిగా సిరికొండ విక్రమ్‌కుమార్ ఎన్నికయ్యారు.

కంఠమహేశ్వర స్వామి కల్యాణం

దంతాలపల్లి: మండలం ఆగాపేట గ్రామంలో ఆదివారం గౌడ కులదైవమైన కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కల్యాణం గౌడ కులస్తులు ఘనంగా జరిపించారు.

రేపు బీఆర్ఎస్ సమావేశం

బయ్యారం: ఈనెల 25న నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందులో మండలస్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బయ్యారం: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధిని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రలను వ్యతిరేకించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడల సత్యనారాయణ అన్నారు. ఆదివారం బయ్యారంలో సంఘం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సొమ్మయ్య, మురళీ, కృష్ణ, నర్సింహ, నాగేశ్వర్ రావు, లింగన్న, తదితరలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కురవి: ఆర్ఎంపీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవినాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కురవి, సీరోలు మండలాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వార్షిక సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు, సురేందర్, శ్రీనివాస్, శ్రీశైలం, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కలప స్వాధీనం

డోర్నకల్: మండలంలోని ఫకీరాతండాలో రోడ్డు ప్రక్కన నిల్వ చేసిన కలప దిమ్మెలను ఆదివారం డోర్నకల్ పోలీసులు స్వాధీన పర్చుకున్నారు. సీఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం ఫకీరాతండాలో కలప దిమ్మెలను నిల్వ చేశారనే సమాచారం మేరకు తమ సిబ్బంది రోడ్డు ప్రక్కన కలప దిమ్మెలను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కలప దిమ్మెల స్వాధీనంపై ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించనున్నట్లు సీఐ తెలిపారు.

కౌన్సిల్ సమావేశం

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో ఆదివారం ఎల్ఐసీ ఏఓ వన్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌పీఎన్ రెడ్డి, జోనల్ ప్రధాన కార్యదర్శి పీఎల్ఎన్ నర్సింహ రావు మాట్లాడుతూ.. ఏజెంట్ల ప్రొఫెషనల్ ట్యాక్స్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు మూడు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈనెల 21రాత్రి కురిసిన భారీ వర్షం, ఇదురుగాలులకు మండల కేంద్రంలో సుమారు 40, మరిపెడ గ్రామాలలో సుమారు 30 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. తక్షణమే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్లి కృష్ణ, ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మేడే జయప్రదం కోసం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు సీతారామయ్య, గడ్డం అనురాధ, శివబాబు, వరదయ్య, శివారపు శ్రీధర్, మదార్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

మరిపెడ రూరల్: మరిపెడ మండలంలోని ఆనెపురం స్టేజీ నుంచి అనెపురం గ్రామం వరకు శుక్రవారం వీచిన గాలులకు చెట్ల కొమ్మలన్నీ విరిగి ప్రధాన రహదారిపై పడ్డాయి. ఆదివారం దళిత కాలనీ యువకులు చెట్ల కొమ్మలన్నిటిని తొలగించారు. యువకులను వాహనదారులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: రేషన్ డీలర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు గొర్రె వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం డీలర్ల గౌరవ వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న వరంగల్‌లో రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి రేషన్ డీలర్లు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జంపాల రమేష్, సట్ల రజిత శ్రీనివాస్, మహమ్మద్‌అలీ, రజిత, వెంకట్రావు, సర్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవా పురస్కారం

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్‌కు చెందిన పాత్రికేయులు, రచయిత గుండోజు శ్రీనివాస్‌కు జర్నలిజం రంగంలో ఉత్తమ సేవలు కనపర్చినందుకు గానూ అంబేద్కర్ సేవా పురస్కారం 2023 అవార్డు దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందుకున్నాడు.

విరిగిన విద్యుత్ స్తంభాలు



గార్ల: గార్లలో ఆదివారం వీచిన ఈదురు గాలులకు స్థానిక నిర్మలా హైస్కూల్ వెనుక భాగంలో 5విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో గార్ల పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

మహబూబాబాద్ రూరల్: గాలి దుమారం, ఈదురుగాలులు, ఆకాల వర్షం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితుల్లో రెండు రోజులుగా రైతన్నలు కష్టపడుతున్నారు. ఆదివారం సాయంత్రం సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిసాయి. ముందస్తుగా మిర్చి రాశులపై కవర్లు కప్పుకోగా మరికొన్ని చోట్ల ఆరబోసిన మిర్చిని ఒక చోట చేర్చి తడవకుండా జాగ్రత్త పడ్డారు.